క్లుప్తంగా

నేటి నుంచి గుడివంక ఆలయ బ్రహ్మోత్సవాలు



శ్రీ వళ్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి

గుడుపల్లె: గుడివంక శ్రీ వళ్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం నుంచి ప్రారంభమవుతాయని ఆలయ పాలక మండలి సభ్యులు తెలిపారు. 3న అభిషేకం, గంగపూజలు, రుద్రాభిషేకం, 4న నవగ్రహ పూజలు కలశ స్థాపన, 5న రుద్రాభిషేకం, 6న కల్యాణోత్సవం 7న రథోత్సవం, బాణు వేడుకలు, 8న వసంతోత్సవం, రాత్రి భజన కీర్తనలు, 9న ఆడికృత్తిక, కావడి మొక్కుల చెల్లింపు, 10న అభిషేకం మహా మంగళ హారతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు వివరించారు. వారం పాటు స్వామి వారి ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనమిస్తారు. ప్రతి రోజూ భక్తులకు అన్నదానం చేస్తారు.

అన్ని ఏర్పాట్లు చేశాం



వేపమాను కొండపై బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన గుడివంక ఆలయం

బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చెర్మన్ సుబ్రమణ్యం తెలిపారు. క్యూలు, బారికేడ్లు ఏర్పాటు చేశామని, కావడి మొక్కులు చెల్లించేందుకు వచ్చే భక్తులకు స్వామివారి దర్శనార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కుప్పం నుంచి ప్రతి అర్థగంటకు ఆర్టీసీ బస్సులు సౌకర్యం కల్పించారని తెలియజేశారు.

5న మున్సిపల్ రూముల వేలం

పుంగనూరు: పట్టణంలోని మున్సిపల్ సంతగేటులో నిర్మించిన మూడు వ్యాపార సముదాయాలను ఈనెల 5న వేలం వేయనున్నట్లు కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి బుధవారం తెలిపారు. మూడేళ్లపాటు లీజుకు వేలం వేయనున్నట్లు చెప్పారు. ఆసక్తి కలిగిన వారు నిర్ణీత ధరావత్తు చెల్లించి 11 గంటలకు వేలంలో పాల్గొనాలని కోరారు.

రుణాలతో ఆర్థికంగా ముందుకు..



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి

సదుం: స్వయం సహాయక సంఘ సభ్యులు రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా వృద్ధి చెందాలని ఎంపీపీ ఎల్లప్ప కోరారు. స్థానిక సమాఖ్య భవనంలో మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించా రు. ఎంపీపీతోపాటు జెడ్పీటీసీ సభ్యుడు సో మశేఖర్‌రెడ్డి మాట్లాడారు. మహిళల అభ్యున్న తి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం కుటుంబానికి చేదోడువాదోడుగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ఏపీ యం హరిప్రసాద్, స్త్రీనిధి మేనేజర్ రమ్యసా యి, సీసీలు మధుసూదన్‌రెడ్డి, రమేష్, భాను కుమార్, సుజాత పాల్గొన్నారు.

బోరు ప్రారంభం

సదుం: స్థానిక మహాత్మా జ్యోతీబా పూలే బా లుర గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేలా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పెద్దిరెడ్డి తెలిపారు. కళాశాలలో మంత్రి చొరవతో రూ.4 లక్షలతో కొత్త బోరు వేసి, మోటారు ఏ ర్పాటు చేశారు. దీనిని ఆయన బుధవారం ప్రా రంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాసులరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ దేవరాయల విగ్రహానికి పూజలు



పలమనేరు: పట్టణంలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ దేవరాయల విగ్రహానికి బాస్ (బలిజ సేవాసంఘం) ఆధ్వర్యంలో బుధవారం పలువురు పూలమాల వేసి పూజలు చేశారు. పట్టణంలో 'బాస్' సేవలకు తాము అండగా ఉంటామని పీతాంబరం కళ్యాణ్, ముఖేష్ సోదరులు పేర్కొన్నారు. ఇదలా ఉంచితే, ఇక్కడి విగ్రహం వద్ద 365 రోజుల పాటు పూలమాల వేయడం , అన్నదానం చేయడం విదితమే. కార్యక్రమంలో సంఘ నాయకులు బాబు, నరేష్, ప్రవీణ్, అమ్ములు, కోటి తదితరులు పాల్గొన్నారు.

తల్లీబిడ్డల ఆరోగ్యానికి సంపూర్ణ పోషణ

- గర్భిణులు, బాలింతలకు కిట్ల పంపిణీలో ఎమ్మెల్సీ భరత్



శాంతిపురం : వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ భరత్, నాయకులు

శాంతిపురం: గర్భిణులు, బాలింతలు, శిశువుల సంపూర్ణ ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వం పంపిణీ చేస్తున్న వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను సద్వినియోగం చేసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని ఎమ్మెల్సీ భరత్ ఆకాంక్షించారు. బుధవారం శాంతిపురంలో ఆయన గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేసి మాట్లాడారు. కిట్లలో 3 కిలోల బియ్యం, కిలో చొప్పున కంది పప్పు, అటుకులు, రాగి పిండి, జొన్న పిండి, అర్ధ కిలో పామోలిన్, పావు కిలో చొప్పున బెల్లం, చిక్కి, 5 లీటర్ల పాలు, 25 గుడ్లను కిట్‌గా ఇస్తోందని, అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండా వీటితో ఇంట్లోనే కావాల్సిన వంటకాలను చేసుకుని తినవచ్చన్నారు.రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, ఎంపీడీఓ హేమమాలిని, తహసీల్దార్ నరసింహులు, ఐసీడీఎస్ సీడీపీఓ కల్పన, నాయకులు టివి పట్టాభి, పెద్దన్న, వీరభద్ర, సుబ్రమణ్యం, రమేష్, రామచంద్ర పాల్గొన్నారు.

కుప్పం: మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను గర్భిణులు, బాలింతలకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ పంపిణీ చేసి మాట్లాడారు. మహిళల కోసం అన్ని విధాలా ఆలోచిస్తున్న సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఎంపీపీ అశ్విని, జెడ్పీటీసీ శరవణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రామకుప్పం: స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గర్భవతులు, బాలింతలకు జగనన్న సంపూర్ణ పోషణ కిట్లను ఎంపీపీ సుబ్రమణ్యం, ననియాలలో సర్పంచ్ మల్లిక పంపిణీ చేశారు. ఎంపీడీఓ రాధాకృష్ణ, తహసీల్దార్ మురళి, మండల వైఎస్సార్ సీపీ కో– కన్వీనర్ చంద్రారెడ్డి, నేతలు సుగుణప్ప, గోవిందప్ప, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మావతి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



వి.కోటలో..

గుడుపల్లె: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను ఎంపీపీ వరలక్ష్మి పంపిణీ చేసి మాట్లాడారు. మండలంలోని 673 మంది బాలింతలు, గర్భిణులకు వీటిని అందజేసినట్లు ఆమె చెప్పారు. జెడ్పీటీసీ క్రిష్ణమూర్తి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఐసీడీఎస్ పీఓ అరుణ, సూపర్‌వైజర్ సుజాత, సర్పంచులు రామమూర్తి, చెన్నరాయన్ పాల్గొన్నారు.

పుంగనూరు నియోజకవర్గం

పుంగనూరు: ఐసీడీఎస్ సీడీపీఓ రాజేశ్వరి, సూపర్‌వైజర్ ఆయిషాబేగం ఆధ్వర్యంలో ఎంపీపీ అక్కి సాని భాస్కర్‌రెడ్డి వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను బాలింతలకు, గర్భవతులకు పంపిణీ చేశారు. అలాగే మున్సిపాలిటీలో చైర్మన్ అలీమ్‌బాషా, కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము ఆధ్వర్యంలో కిట్లను పంపిణీ చేశారు. కౌన్సిలర్లు త్యాగరాజు, కొండవీటి గంగులమ్మ, పద్మావతి తమ వార్డుల లో పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

సదుం: వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప మండల పరిషత్ కార్యాలయంలో పంపిణీ చేశారు. సర్పంచ్ ఉషారాణి, ఆర్‌ఐ ప్రసాద్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మల్లీశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చౌడేపల్లె: మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, ప్రజాప్రతినిధులు సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేసి మాట్లాడారు. మండల వ్యాప్తంగా 520 మందికి పంపిణీ చేసినట్లు పెద్దిరెడ్డి చెప్పారు. ఎంపీపీ రామమూర్తి, వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు అంజిబాబు, రుక్మిణమ్మ, ఎంపీటీసీ రూపారేఖ, ఏసీడీపీఓ అమరజ్యోతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సులోచన, రమాదేవి, హరిత పాల్గొన్నారు.

సోమల: మండలంలోని కందూరులో గర్భిణులు, బాలింతలు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను ఎంపీపీ ఈశ్వరయ్య, పెద్ద ఉప్పరపల్లెలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ గంగాధరం, పొదలగుంటపల్లెలో ఎంపీటీసీ నాగభూషణంరెడ్డి, నంజంపేటలో వెంకటరెడ్డి పంపిణీ చేసి మాట్లాడారు. సర్పంచ్ బాషా మసూద్, సెక్రటరీ జయశంకర్, రామనారాయణ, నాగేంద్ర, పగడాల శివ పాల్గొన్నారు.

పులిచెర్ల(కల్లూరు): పులిచెర్ల ఐసీడీఎస్ కార్యాలయంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి పంపిణీ చేశారు. పదిరకాల సరుకులను 53 అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణులు, బాలింతలకు అందజేసి మాట్లాడారు. ఎంఈఓలు సిద్ధరామయ్య, తాతయ్య, సూపర్‌వైజర్లు విజయలక్ష్మి , రమాదేవి, నాయకులు ప్రసాద్, గోవిందరెడ్డి పాల్గొన్నారు.

రొంపిచెర్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్‌రెడ్డి కిట్లను పంపిణీ చేసి మాట్లాడారు. మండలంలో 325 మంది గర్భవతులు, బాలింతలు ఉన్నారని, వారందరికీ ఈ కిట్లను పంపిణీ చేస్తారన్నారు. ఎంపీడీఓ రాజేంద్ర, తహసీల్దార్ అమర్‌నాథ్, వైస్ ఎంపీపీ విజయశేఖర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శిరీష, సర్పంచ్ ఇబ్రహీంఖాన్, వైఎస్సార్‌సీపీ నాయకులు కమలాకర్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, హరికృష్ణారెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.



పుంగనూరులో పోషణ కిట్లను పంపిణీ చేస్తున్న భాస్కర్‌రెడ్డి, సీడీపీఓ రాజేశ్వరి



సదుంలో..



పులిచెర్లలో సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ



రొంపిచెర్లలో..

పలమనేరు నియోజకవర్గం

పలమనేరు: పలమనేరులో మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేసి మాట్లాడారు. గర్భవతులు, బాలింతల సౌకర్యార్థం వారి ఇళ్లకే వెళ్లి కిట్లను పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. సీడీపీఓ ఇందిరా ప్రియదర్శిని, ఎంపీపీ రోజా, ఎంపీడీఓ విద్యాసాగర్, తహసీల్దార్ కుప్పుస్వామి, సూపర్‌వైజర్లు నజ్మా, ద్రాక్షాయణి, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

గంగవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను జెడ్పీటీసీ సభ్యురాలు పార్వతి పంపిణీ చేసి మాట్లాడారు. ఎంపీడీఓ తాజ్‌మస్రూర్, తహసీల్దార్ అమర్నాథ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్ప, సునీత తదితరులు పాల్గొన్నారు.

వి.కోట: స్థానిక స్త్రీశక్తి భవనంలో ఎంపీపీ యువరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. తహసీల్దార్ చిట్టిబాబు, వైస్ ఎంపీపీ తమీమ్‌ఖాన్, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లె : తల్లిపాలే బిడ్డ ఆరోగ్యానికి శ్రేయస్కరమని వైద్యాధికారి విజయ్‌చంద్ర అన్నారు. బుధవారం బైరెడ్డిపల్లెలో తల్లిపాల వారోత్సవాల అవగాహన ర్యాలీ నిర్వహించారు. మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం సచివాలయం వద్ద గర్భిణులకు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. సర్పంచ్ వెంకటేష్, తహసీల్దార్ కుమారస్వామి, ఎంపీడీఓ రాజేంద్రబాలాజీ, సీడీపీఓ మాధవీలత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శారద, హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రమ్మ, ఆరోగ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పలమనేరు : టేక్‌హోం రేషన్ కిట్లను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర



బైరెడ్డిపల్లెలో..



గంగవరంలో..



కుప్పంలో..



రామకుప్పంలో..



గుడుపల్లెలో..



చౌడేపల్లెలో..



సోమల: కిట్లను పంపిణీ చేస్తున్న నేతలు

6న మంత్రి పెద్దిరెడ్డి పర్యటన విజయవంతం చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి

చౌడేపల్లె: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈనెల 6న ఆదివారం మండలంలో పర్యటించి, పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారని, పర్యటనను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన ప్రజాప్రతినిధులు, పార్టీశ్రేణులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉపాధి హామీ పథకం కింద మండలానికి రూ.60 లక్షలు మంజూరు చేశారని, అవసరమైన పనులను గుర్తించి, వాటికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. మినరల్ వాటర్ కేంద్రాలు పూర్తి చేసిన ప్రాంతాల్లో ప్రారంభోత్సవాలకు చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. సమావేశంలో ఎంపీపీ రామమూర్తి, మాజీ ఎంపీపీలు రుక్మిణమ్మ, రెడ్డిప్రకాష్, అంజిబాబు, వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, పార్టీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు నాగరాజ, బోయకొండ కమిటీ మాజీ మెంబరు నాగరాజ, పాల ఏకరి కార్పొరేషన్ డైరెక్టర్ లడ్డూ రమణ తదితరులు పాల్గొన్నారు. ఆ తర్వాత వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను, బోయకొండలో సీసీ రోడ్డు పనులను పెద్దిరెడ్డి పరిశీలించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. ట్రాన్స్‌కో ఏఈ రాజశేఖర్, ఈఓ చంద్రమౌళితో చర్చించారు.

దళిత నాయకుల నిరసన ర్యాలీ

- తెలుగుదేశం పార్టీ తీరుపై మండిపాటు



నిరసన వ్యక్తం చేస్తున్న దళిత నాయకులు

పుంగనూరు: పుంగనూరు నియోజకవర్గంలో సాగు, తాగునీటి కోసం నిర్మిస్తున్న ప్రాజెక్టులను తెలుగుదేశం పార్టీ నేతలు అడ్డుకోవడంపై దళితులు నిరసన వ్యక్తం చేశారు. బుధవారం దళిత నాయకులు నిరసన ర్యాలీ నిర్వహించారు. దీనికి నేతృత్వం వహించి రాజు, కృష్ణప్ప మాట్లాడారు. ప్రాజెక్టులను అడ్డుకున్న ప్రతిపక్షాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. పుంగనూరు అభివృద్ధిని చూసి సహించలేక తప్పుడు కేసు వేసి, స్టేలు తెచ్చారని విమర్శించారు. కార్యక్రమంలో దళిత నేతలు గంగాధరం, నారాయణస్వామి, గంగులమ్మ, ముస్లిం నాయకులు జావీద్, ఫయాజ్, బర్కత్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలలో పోషకాలు పుష్కలం



తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తున్న జయశంకర్

పలమనేరు: తల్లిపాలతోనే బిడ్డకు ఎదుగుదల అవసరమైన పోషకాలు పుష్కలంగా అందుతాయని పలమనేరు మండల ఆరోగ్య విస్తరణ అధికారి జయశంకర్ అన్నారు. మండలంలోని జరావారిపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల ప్రాముఖ్యతపై తల్లులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ, శిశువు పుట్టిన గంటలోపు తప్పనిసరిగా తల్లిపాలను పట్టించాలన్నారు. దీనివల్ల భవిష్యత్తులో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం చాముండేశ్వరి, ఆశావర్కర్లు, తల్లులు పాల్గొన్నారు.

మామిడిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా హార్టికల్చర్ అధికారి మధుసూదనరెడ్డి

చౌడేపల్లె: మామిడి పంట కోతలు పూర్తయ్యాయని, యాజమాన్య పద్ధతులను పాటించేలా అవగాహన సదస్సులు నిర్వహించాలని జిల్లా హార్టికల్చర్ అధికారి మధుసూదనరెడ్డి ఆదేశించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో చౌడేపల్లె, సోమల, సదుం, పులిచెర్ల, రొంపిచెర్ల, పుంగనూరు, గంగవరం, పెద్ద పంజాణి మండలాల సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, మామిడి తోటల్లో కోతలు పూర్తిచేసిన 20 రోజుల తరువాత కొమ్మల కత్తిరింపులు చేయాలని, ఎండిన కొమ్మలను తొలగించాలని, కత్తిరింపులు చేసిన వెంటనే ఒక లీటరు నీటికి 10 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ ద్రావణం పూయాలన్నారు. రైతులు అధికారుల సూచనలు పాటించి మొక్క వయస్సును బట్టి ఎరువులు వేయాలన్నారు. ఆధునిక పద్ధతులను పాటిస్తే రాబోయే పంటలో అధిక దిగుబడులు పొందేందుకు అవకాశం ఉందన్నారు. సమావేశంలో పుంగనూరు ఏడీఏ శివకుమార్, శాస్త్రవేత్త రాఘవేంద్ర , హార్టికల్చర్ అధికారిణి సంతోషి కుమారి పాల్గొన్నారు.

సంక్షేమానికి అండగా నిలవండి



లబ్ధిదారులకు సంక్షేమ బావుటా బుక్‌లెట్లను ఇస్తున్న ఎమ్మెల్సీ భరత్, నాయకులు

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్సీ భరత్

శాంతిపురం: ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంతి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని ఎమ్మెల్సీ భరత్ కోరారు. బుధవారం అబకలదొడ్డి పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పలకరించారు. ఆయా కుటుంబాలకు అందిన పథకాల లబ్ధిని బుక్‌లెట్లతో వివరించారు. అబకలదొడ్డి కాలనీలో సరిపడా మురుగు కాలువలు లేక ఇబ్బందిగా ఉందని స్థానికులు చెప్పడంతో తక్షణం మంజూరు చేస్తున్నట్టు ఆయన ప్రకటించారు. అనంతరం మాట్లాడారు. సంక్షేమ పథకాలతో మనరాష్ట్రం శ్రీలంక అవుతుందని పనికట్టుకుని విమర్శించిన నోళ్లే ..తమను గెలిపిస్తే అంతకు మించిన పథకాలు అమలు చేస్తామని ఓట్ల కోసం హామీలు గుప్పిస్తున్నాయని అపహాస్యం చేశారు. జగనన్న పాలనలో రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారని ఇంతకాలం ఎల్లో మీడియాలో గగ్గోలు పెట్టిన వారికి చెంపపెట్టులా కేంద్ర ప్రభుత్వం వివరాలు వెల్లడించడం మింగుడు పడటం లేదన్నారు. జనానికి రూపాయి కూడా ఇవ్వని చంద్రబాబు సీఎంగా రూ 2,64,451 కోట్లు అప్పులు చేస్తే, ప్రతి కుటుంబానికి లక్షల రూపాయలు అందించిన జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో చేసిన అప్పులు రూ 1,77,991 కోట్లు మాత్రమేనని స్పష్టం చేశారు. జగనన్న చేసిన అప్పులు జనానికి చేరితే చంద్రబాబు చేసిన అప్పులు ఎక్కడికి వెళ్లాయో ఆలోచించాలని కోరారు. కార్యక్రమంలో రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాసులు, పార్టీ మండల కన్వీనర్ కన్వీనర్ బుల్లెట్ దండపాణి, వైస్ ఎంపీపీ పట్టాభి, రెస్కో మాజీ చైర్మన్ చక్రపాణి రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ల డైరెక్టర్లు పెద్దన్న, కృష్ణమూర్తి, స్థానిక సర్పంచ్ చిన్నప్ప, నాయకులు మురుగేష్, రఘురామిరెడ్డి, మునిరత్నంగౌడు, విజయకుమార్, వీరబద్రప్ప, కృష్ణ, జగదీష్, అశ్వత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు లయన్స్‌క్లబ్ వితరణ



వికలాంగులకు బియ్యం బస్తాలను పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

వి.కోట: స్థానిక లయన్స్‌క్లబ్ సభ్యులు మండలంలోని15 మంది వికలాంగులకు ఒక్కొక్కరికి 25 కేజీల బస్తాల బియ్యం వితరణ చేశారు. అనంతరం నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అధ్యక్షుడిగా ఎన్‌ఆర్ లోకేష్, కార్యదర్శిగా బివి.మంజునాథ్, కోశాధికారిగా శబరీష్, ఉపాధ్యక్షుడిగా ధీరజ్ నియమితులయ్యారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు సురేంద్రగౌడు, సభ్యులు నాగరాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

గుడిపాల: ఓ లారీకి తృటిలో ప్రమాదం తప్పింది. బుధవారం తమిళనాడు నుంచి ఓ కంటైనర్ లారీ చలిచీమలపల్లె మీదుగా గుడిపాలకు వెళుతోంది. చలిచీమలపల్లె సమీపంలో విద్యుత్ తీగలు కంటైనర్ లారీకి తగలడంతో డ్రైవర్ గమనించి లారీలో నుంచి బయటకు దూకేశాడు. వైర్ల రాపిడి కారణంగా ట్రాన్స్‌ఫార్మర్‌లో ఫ్యూజ్ కాలిపోవడంతో ప్రమాదం తప్పింది. అప్పటికే టైర్లపైన కరెంట్ తీగలు పడడంతో టైర్ కాలింది. పక్కనే గ్రామస్తులు చూసి టైర్లకు నీళ్లు పోసి మంటలు ఆర్పారు. విషయం తెలుసుకున్న ట్రాన్స్‌కో ఏఈ కరీముల్లా సంఘటన స్థలానికి చేరుకుని వెంటనే మరమ్మతులు చేయించారు.